బస్తీల్లో సమస్యల పరిష్కారానికి కృషి

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్

బొల్లారం/మారేడ్‌పల్లి, జూన్ 23:కంటోన్మెంట్ ఏడో వార్డు పరిధిలోని ఓల్డ్,న్యూ గాంధీ నగర్‌లో ఆదివారం ఎమ్మెల్యే శ్రీ గణేష్ పర్యటించి బస్తీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ మేరకు బస్తీవాసులు ఓపెన్ నాలా,డ్రైనేజీ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఫోన్‌లో సంబంధిత బోర్డు అధికారులతో మాట్లాడి త్వరలోనే బస్తీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించి..గెలిపించారు

ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. కంటోన్మెంట్ ఐదో వార్డు శ్రీపురి కాలనీ రెసిడెన్సి అసోసియేషన్ ప్రతినిధులు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీ గణేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు స్థానికంగా రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...శ్రీపురి కాలనీ వాసులందరూ ఏర్పాటు చేసిన సమావేశానికి రావడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. కాలనీ వాసులందరూ తనకు ఓటు వేసి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు కాలనీ వాసులందరికీ ఎల్లప్పుడు రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ ప్రదీప్ రాజ్, వైస్ ప్రెసిడెంట్ భరత్, రాందీప్ రాజ్, వసుధ, రాజేశ్వర్, సతీష్ గుప్తా, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

గాంధీ నగర్‌లో డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్

సమస్యలు లేకుండా కృషి చేస్తా

కార్పొరేటర్ సామల హేమ

అన్నానగర్‌లో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్,జూన్ 23: అన్నానగర్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని అధికారులతో కలిసి పరిష్కరిస్తామని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని అన్నానగర్‌లో ఆమె పర్యటించారు. అక్కడ స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. త్రీ ఫేస్ కరెంట్ , పాత కరెంట్ పోల్స్ ప్రమాదకరంగా మారాయని, వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని స్థానికులు కార్పొరేటర్ హేమ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆమె సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే చిలకలగూడ పార్క్ వద్ద డ్రైనేజీ ఓవర్ ఫ్లో ఉందని స్థానికులు ఫిర్యాదు చేయగా అక్కడకు చేరుకుని సమస్యను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆయూష్‌కు రెగ్యులర్ కమిషనర్‌ను నియమించాలి

కాచిగూడ, జూన్ 23: ఆయూష్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి ఆయూష్ విభానికి రెగ్యులర్ కమిషనర్‌ను నియమించాలని పెన్షనర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆదివారం కాచిగూడలో వారు మాట్లాడుతూ.. నేళ్లుగా కమిషనర్‌ను నియమించకపోవడంతో ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలు పరిష్కారం కావడంలేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకొని ఆయూష్‌కు కమిషనర్‌ను నియమించాలని కోరారు

కంటోన్మెంట్ అభివృద్ధికి కృషి

సమావేశంలో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్

బొల్లారం,జూన్ 23: కంటోన్మెంట్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.ఆదివారం కంటోన్మెంట్‌లోని పలు వార్డులలో పర్యటించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు,కార్యకర్తలు శాలువాతో సత్కరించారు.అనంతరం ఆరో వార్డులో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు భానుక మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నిధులతో కంటోన్మెంట్ నియోజకవర్గం నిరంతరం అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వంశా తిలక్,బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామక్రిష్ణ,మాజీ ఉపాధ్యక్షులు నర్మదా మల్లికార్జున్ పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే.. గుర్తింపు

ప్రొఫెసర్ రాధా, ప్రొఫెసర్ కమలను సన్మానిస్తున్న నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు

బన్సీలాల్‌పేట్, జూన్ 23 : ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, హైదరాబాద్ ప్రిన్సిపాల్‌గా ఇటీవల పదవీ విరమణ చేసిన ప్రొఫెసర్ డి.ఆర్.రాధా రుక్మిణి, గద్వాల నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీ.కమలకు సహోద్యోగులు ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. ఇన్‌చార్జి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ నర్సింగ్ బి.విద్యుల్లత, తెలంగాణ నర్సింగ్ మిడ్‌వైఫరీ కౌన్సిల్ రిజిస్ట్రార్ బి.విద్యావతి, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, హైదరాబాద్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జి.పద్మ, అధ్యాపకులు హాజరయ్యారు.

నర్సింగ్ విద్యా బోధనలో అంకితభావం, విధి నిర్వహణలో నిజాయితీగా పనిచేసిన అధ్యాపకుల సేవలు మరచిపోలేమని వారు ఈ సందర్భంగా అన్నారు.

మహిళ చికిత్సకు ఆర్థిక సాయం

సికింద్రాబాద్,జూన్ 23: రెండు కిడ్నీలు ఫెయిల్ అయి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఓ మహిళను సికింద్రాబాద్ మున్నూరు కాపు సంఘం సభ్యులు ఆదుకున్నారు.ఆసంఘం అధ్యక్షుడు హనుమంతరావు ఆధ్వర్యంలో సేకరించిన ఒక లక్షా 30 వేలు ఆదివారం నామాలగుండులోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో సంధ్యకు ఆదివారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంప చంద్రమోహన్, వెంకటేశ్వరరావు , లక్ష్మణ్ , జర్నలిస్ట్ మున్నూరు చందు, రాచూరి లక్ష్మి, నీలి జ్యోతి, మదన్ మోహన్, కట్కూరి శ్రీకాంత్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేద మహిళకు ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న మున్నూరు కాపు సంఘం నాయకులు

తలసాని శంకర్ యాదవ్..

సేవలు మరువలేనివి

–బోయిన్‌పల్లి మార్కెట్‌లో శంకర్ యాదవ్ జ్ఞాపకార్థం

కార్యక్రమంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

బోయిన్‌పల్లి మార్కెట్ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

మారేడ్‌పల్లి, జూన్ 23: కార్మికులు, వర్తకుల సమస్యల పరిష్కారం కోసం తలసాని శంకర్ యాదవ్ చేసిన సేవలు మరువలేనివని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బోయిన్‌పల్లి మార్కెట్ వర్తకులు, కార్మికుల సంఘం మాజీ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ జ్ఞాపకార్థం శంకర్ యాదవ్ సోదరుడు నర్సింగ్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం బోయిన్‌పల్లి మార్కెట్ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ యాదవ్ చిత్రపటానికి ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీ గణేష్‌లు పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్మికులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన వ్యక్తి తలసాని శంకర్ యాదవ్ అని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, పాలక మండలి సభ్యులు గిరిధర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు టీఎన్. శ్రీనివాస్, తలసాని శంకర్ యాదవ్ సోదరులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పరామర్శ

మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి పరామర్శించారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు , మోండా మార్కెట్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ ఈ నెల 10న మృతి చెందారు. విషయం తెలుసుకున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని రాధికా కాలనీలోని శంకర్ యాదవ్ నివాసానికి చేరుకొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.
– మారేడ్‌పల్లి

ఆదివారం సాయంత్రం సికిద్రాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

అన్నదానం ఎంతో గొప్పది

అన్నం ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న సినీ నటుడు గౌతంరాజు,చిత్రంలో స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ సంజీవ్‌కుమార్, సభ్యులు

బన్సీలాల్‌పేట్, జూన్ 23 : అన్ని దానాల్లో కన్నా అన్నదానం ఎంతో గొప్పదని సీనియర్ సినీ నటుడు గౌతంరాజు అన్నారు. పద్మావావునగర్‌కు చెందిన స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 255వ అన్నదానం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన గౌతంరాజు మాట్లాడుతూ.. ప్రతి ఆదివారం ఎంతో నిబద్ధత, నిస్వార్థంగా, అంకితభావంతో ప్రజలకు సేవ చేస్తున్న స్కై ఫౌండేషన్ సంస్థను అభినందించారు. అనంతరం స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై.సంజీవ్ కుమార్ మాట్లాడుతూ రోడ్ల పక్కన, ఫుట్‌పాత్‌లపై ఉంటున్న వృద్ధులను, నిరాశ్రయులను, దివ్యాంగులను ఆప్యాయంగా పలకరించి వారికి భోజనం సమకూర్చుతున్నామన్నారు. తీవ్రమైన ఎండలు, వానలకు అల్లాడుతున్న అనాథలు, నిరాశ్రయులను చేరదీసి వారికి ఆశ్రయం, ఉపాధి అవకాశాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. స్కై ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు ఓ.పావని, సభ్యులు నేహా, ఇర్ఫాన్, అఖిల్, శుభం, జతిన్‌లు పాల్గొన్నారు.

శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బీజేపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు.ఆదివారం చిలకలగూడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆప్పార్టీ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి,సికింద్రాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన మేకల సారంగపాణి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాచమల్ల కృష్ణమూర్తి,అడ్వకేట్ సురేందర్,కందాడి నాగేశ్వర్‌రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.
– సికింద్రాబాద్,జూన్ 23:

టీ ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక

రాష్ట్ర అధ్యక్షులు శ్రీను చేతుల మీదుగా ఎన్నిక పత్రాలను అందుకుంటున్న కమిటీ సభ్యులు.

అడ్డగుట్ట, జూన్ 23 : టీ ఎమ్మార్పీఎస్ సికింద్రాబాద్ నూతన కమిటీని టీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీను, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు యాదగిరిల ఆధ్వర్యంలో ఆదివారం ఈ కమిటీని ఎన్ను కున్నారు. సికింద్రాబాద్ ఇన్‌చార్జ్‌గా గడ్డం మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పరుశురాం, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్‌లను రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీను ఈ సందర్భంగా ప్రకటించారు.

దేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి

హిమాయత్‌నగర్, జూన్ 23: దేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు విజయేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. నారాయణగూడలోని కేశవ మెమోరియల్ ఆడిటోరియంలో ఆదివారం స్వదేశీ స్వావలంభి భారత్ అభియాన్ రాష్ట్ర సభ జరిగింది. వారు మాట్లాడుతూ చిన్న తరహా, సూక్ష్మ తరహా పరిశ్రమలను నెలకొల్పి ఉపాధి పెంపొందించేందుకు యువత ముందుకు రావాలన్నారు. జపాన్, చైనాల కంటే ఉపాధి కల్పనా రంగంలో భారత్ ముందుందని చెప్పారు. స్వదేశీ భాష, వస్తు వాడకంతోనే దేశం మరింత ప్రగతి సాధిస్తుందన్నారు.

అడవులను కాపాడుకునేందుకు..

అడవులు బాగుండాలి..అవి బాగుంటేనే జంతువులు సురక్షితంగా ఉంటాయి. దానిలో భాగంగా అడవులను ఎలా రక్షించుకోవాలి అన్న దృశ్యాలను ఉస్మానియా వర్సిటీలోని పోలీస్ స్టేషన్ ఎదుట ఉన్న రాళ్లపై జంతువుల చిత్రాలను పెయింటింగ్‌తో వేశారు. అటు నుంచి పోయే వారిని ఆకట్టుకునేవిధంగా ఉన్నాయి. దీంతో పర్యాటకులు వాటిని చూసి ఫొటోలు దిగుతూ సందడి చేస్తున్నారు. –ఉస్మానియా వర్సిటీ

'మహా శూన్యం' గ్రంథావిష్కరణ

రవీంద్రభారతి, జూన్ 23 : తెలంగాణ భా షాసాంస్కృతిక శాఖ సౌజన్యంతో సాంస్కృతి బంధు సారిపల్లి కొండల్‌రావు ఆధ్వర్యంలో యువకళావాహిని నిర్వహణలో రచయిత డా.దీర్ఘాసి విజయభాస్కర్ రచించిన 'మహా శూన్యం'గ్రంథం ఆవిష్కరణ కార్యక్రమాన్ని రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారుడు డాక్టర్ కె.వి. రమణాచారి విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజయభాస్కర్ రచించిన 'మహా శూన్యం' పుస్తకం చాలా అద్భుతంగా ఉందని కొనియాడారు. సభకు సారిపల్లి కొండలరావు అధ్యక్షత వహించిగా ఓలేటి పార్వతీశం, పి. రజినికుమారి, రాచకొండ అరుణ రవికుమార్, లంక లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

హిమాయత్‌నగర్, జూన్ 23: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ దవాఖానల్లో పనిచేస్తున్న శానిటేషన్, పేషంట్‌కేర్, సెక్యూరిటీ కార్మికులకు సకాలంలో వేతనాలు ఇవ్వాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ డిమాండ్ చేశారు. నగరంలో జూలై 3న డీఎంఈ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాకు కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో యూనియన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానలో కార్మికులకు సక్రమంగా జీతాలు ఇవ్వకుండా కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కై కార్మికులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. జీవో నం.60 ప్రకారం రూ.13,600 చెల్లించాల్సి ఉండగా రూ.11వేలు మాత్రమే ఇస్తున్నారని విమర్శించారు. పీఎఫ్ సక్రమంగా చెల్లించకపోవడంతో పాటు సెలవులు ఇవ్వకుండా కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షురాలు ఎం.లక్ష్మిబాయి, ఉప ప్రధాన కార్యదర్శి హసీనాబేగం, నాయకులు పి.సురేశ్, దేవేందర్, సుధాకర్, కిష్టమ్మ, ఇమ్రాన్, వెంకటరాజ్యం పాల్గొన్నారు.

హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ యూసుఫ్

పద్మశాలీలకు అండగా ఉంటా

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, జూన్ 23 : అంబర్‌పేట నియోజకవర్గం పద్మశాలి సంఘానికి ఎల్లప్పు డు అండగా ఉంటానని ఎమ్మె ల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శివంరోడ్డులోని న్యూ ఆజాం కాంప్లెక్స్‌లో సంఘం అధ్యక్షు వర్మాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి చిలక శివ్‌కుమార్, కోశాధికారి బి.అశోక్‌ల ఆధ్వర్యం లో నూతనంగా ఏర్పాటు చేసి న నియోజకవర్గం పద్మశాలి సంఘం కార్యాలయాన్ని గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్‌రావు, గౌరవాధ్యక్షుడు ఎనుగంటి నరేందర్‌లతో కలిసి ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. నియోజకవర్గంలో పద్మశాలి సంఘం చాలా పటిష్టంగా ఉందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తనకు సంపూర్ణ మద్దతు తెలిపి అత్యధిక మెజార్టీతో గెలవడానికి సంఘం ప్రతినిధులు కృషి చేశారని చెప్పారు. తనకు మద్దతు తెలిపిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. సంఘానికి సొంత స్థలం సంపాదించుకుంటే దాని భవన నిర్మాణానికి తనవంతు సహకారం అందజేస్తానని పేరొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం ఇంజినీరింగ్ విభాగం అధ్యక్షుడు డా.పుట్ట పాండురంగయ్య, తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా.మార్తా రమేశ్, సలహాదారులు ప్రొ.తాటికొండ వెంకటరాజయ్య, నక్క రమేశ్, ఉపాధ్యక్షులు ఎ.అంజయ్య, గంగిశెట్టి సత్తయ్య, కార్యనిర్వాహక కార్యదర్శులు గంజి వెంకటరమణ, తీగల నరేందర్, పి.మధుసూదన్, సంయుక్త కార్యదర్శులు గంధమల్ల శ్రీనివాస్, గంగిశెట్టి మల్లేశ్, కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.